చెన్నై | ఆదివారం |
ఏప్రిల్ | 7 | 2019

సాక్షి

# శ్రీరామచంద్రలో అత్యాధునిక కేన్సర్ చికిత్స

టీ.నగర్: పోరూరులోని శ్రీరామచంద్ర హాస్పిటల్‌లో ఉన్నత స్థాయి ఐసోటోప్ కేన్సర్ చికిత్సా విభాగానికి కేంద్ర అణుశక్తి సంస్థ అనుమతినిచ్చినట్లు ఆస్పత్రి యాజమాన్యం శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ చికిత్స థైరాయిడ్, న్యూరో ఎండోక్రైన్ కేన్సర్ చికిత్సల్లో ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. పలు పరిశీలన అనంతరం ఈ అనుమతి లభించినట్లు పేర్కొన్నారు. తక్కువ స్థాయి ఐసోటోప్ చికిత్సలు 1995 నుంచి ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నట్లు ఆస్పత్రి యాజమాన్యం వెల్లడించింది.